
# సత్యవాక్కు

# THE WORD OF TRUTH



## క్రైస్తవ మాసపత్రిక

**AUGUST 2005**

# సత్యవాణి - క్రీస్తు సంఘము
# నిర్వహించు గొప్ప బైబిల్ లెక్చర్‌షిప్

**2005 సెప్టెంబరు 15,16, 17 తేదీలలో**

స్థలం : అంబేద్కర్ భవన్, పాతబస్టాండు దగ్గర (జిల్లా కోర్టు కాంప్లెక్సుకు ఎదురుగా), కాకినాడ - 1.

సమయం : 10.00 a.m., 2.00 p.m. & 6.00 p.m.

ప్రసంగీకులు : Bro. Ken Yearwood, USA.
Bro. Jack Thibodaux, USA.
Bro. Paul Jones, USA.
Bro. Joshua Gootam &
Bro. Ricky Gootam.

మరియు గొప్ప అనుభవజ్ఞులైన దైవసేవకులు దేవుని వర్తమానము నందించుదురు. ఈ కూటములకు అందరు ఆహ్వానితులే. ఈ కూటములకు మిమ్మును ప్రేమ పూర్వకముగా ఆహ్వానించుచున్నాము. మీ కుటుంబ సమేతముగా వచ్చి ఆత్మీయ మేలులు పొందండి. దేవుని వాక్యములోని గొప్ప సత్యములను తెలిసికొనండి.

సత్యవాణి టి.వి. కార్యక్రమములను ప్రతి శనివారం 'తేజ' లోను, ప్రతి మంగళవారం 'మా' టి.వి.లోను ఉదయం 6:30 గంటలకు తప్పక చూడండి.

వందనములతో
బ్రదర్. జాషువా గూటం
ఫోన్ : 0884 - 2363722
2363697


**SATYA VANI**
P.O. BOX. 80
KAKINADA - 533 001.

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH



P.O.Box-80, Kakinada, A.P. 533 001

Ph : 0884 - 2363722

Editor :

**Joshua Gootam**



*Pleading for Restoration of First Century Christianity*

సంపుటిక 26 ఆగష్టు 2005 సంచిక 1


# సంఘ ప్రభుత్వము

(Government of the Church)

క్రీస్తు రాజ్యమే క్రీస్తు సంఘమని గత కొద్ది దినాలలో మనము నేర్చుకొంటిమి. క్రీస్తు సంఘము ఇప్పుడు భూమి మీద ఇంచుమించు 200 దేశములలో నున్నది. మిగిలిన మతసంబంధ సంస్థలకంటె క్రీస్తు సంఘము అతి త్వరితముగా ఇప్పుడు వ్యాపించుచున్నది. అయితే క్రీస్తు సంఘము ఎట్లు పరిపాలింపబడు చున్నది? దీని పాలనా పద్ధతి లేక Organisation ఎట్లున్నది? అని మీరు తలంచుచుండవచ్చును. గనుక ఈనాడు క్రీస్తు సంఘ ప్రభుత్వాన్ని దేవుడు ఎట్లు ఏర్పాటుచేసెనో చూచుకొందాము.

క్రీస్తు, సంఘమునకు శిరస్సయి యున్నారు. "పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది" అని మత్తయి 28:18లో యేసు చెప్పెను. సమస్త అధికారము యేసే కలిగియున్నారు. ఆ అధికారాన్ని ఆయన ఏ మానవునితోను పంచుకొనుట

లేదు. ఆయన పరలోకమునకు ఆరోహణు డయిన తరువాత పేతురును గాని, పౌలును గాని, మరియే మనుష్యుని గాని ఆయనకు ప్రతినిధిగా ఆయన ఎన్నుకొనలేదు. సరిగదా "సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి సమస్తము పైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను" అని ఎఫెసీ 1:22 బోధించుచున్నది. గనుక క్రీస్తు సంఘమునకు భూమి పై ఏ మానవుడు ఒక అధికారిగా లేడు. క్రీస్తు దానిపై సర్వాధికారమును కలిగియున్నారు.

క్రీస్తు సంఘము భూ నలుమూలలా వ్యాపించి యున్నది. సర్వలోక మందున్న సమస్త జనుల మధ్యను అది ఇప్పుడు ఉన్నది. అందువలన అది సార్వజనికమైనది (Universal). వేలకొలది స్థానిక సంఘములతో అది సమకూడినది. ప్రతి స్థానిక సంఘము (Local congre gation) వ్యక్తిగత సభ్యులతో సమ కూర్చ బడినది. ప్రతి స్థానిక సంఘము క్రీస్తునందు సంపూర్ణ స్వాతంత్ర్యము కలిగి యున్నది. అందువలన సంఘ ప్రభుత్వము స్థానికమే గాని, అది జాతీయము గాని, అంతర్జాతీయము గాని కాదు. అట్లయినందు వలన క్రీస్తు సంఘమునకు భూమిపై ముఖ్య కేంద్రము (Head quarter) లేదు. క్రీస్తు ఎక్కడ ఉన్నారో అక్కడే క్రీస్తు సంఘము యొక ముఖ్య కేంద్రమున్నది. ప్రతి స్థాని సంఘమునకు క్రీస్తు శిరస్సయి యున్నార గనుక ఆయన తన సార్వజనిక సంఘమ నకు శిరస్సయి యున్నారు. యేసుక్రీస్ స్థానిక సంఘమందున్న ప్రతి సభ్యుని శిరస్సయి యున్నారు. దీనిని బట్టి ప్ర క్రైస్తవుడు, ప్రతి స్థానిక క్రీస్తు సంఘమ వారి ఏలినవాడయిన క్రీస్తు ఆజ్ఞలను బ నడుచుకొనవలెను. "ప్రతి పురుషుని శిరస్సు క్రీస్తనియు, స్త్రీకి శిరస్సు పురుష డనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియ మీరు తెలిసికొనవలెనని కోరుచున్నారు (1 కొరింథి 11:3).

క్రీస్తు సంఘము యేసుక్రీస్తు ఆజ్ఞలన బట్టి అనగా క్రొత్త నిబంధనను బ మాత్రమే నడుచుకొనును. మానవుల వ్రాసిన నియమావళిని బట్టిగాని, విశ్వా ప్రమాణ పుస్తకాలను బట్టిగాని అ నడుచుకొనదు. బైబిలు ఏమి పల్కు దానినే అది పల్కును, బైబిలు ఎక్కడ మౌ యగునో అది అక్కడ మౌనియగును. క్రీ తప్ప వేరొక అధికారి దానికిలేదు, క్రొ నిబంధన తప్ప వేరొక విశ్వా ప్రమాణము దానికి లేదు.

సంఘమునకు శిరస్సు క్రీస్తు యుండగా అందున్న క్రైస్తవులు సమా త్వము గలవారు. సంఘము

ఔన్నత్యము గల స్థానములను, హెచ్చు తగ్గులు గల స్థానములను దేవుడు ఏర్పాటు చేయలేదు. ఒక్కడే మీ తండ్రి, ఆయన పరలోక మందున్నాడు. మీరం దరు సహోదరులు అని క్రీస్తు బోధించెను (మత్తయి 23:8,9). అయితే సంఘ మందున్న ప్రతి సభ్యునికి కొన్ని బాధ్యతలు ఈయబడినవి. మన భౌతిక శరీరములో యున్న ఒక్కొక్క అవయవము చేయు పని ఎంత ప్రాముఖ్యమైనదో క్రీస్తు శరీరములో యున్న ప్రతి క్రైస్తవుడు చేయు పని అంత ప్రాముఖ్యమైనది. "ఒక్క శరీరములో మనకు అనేక అవయవము లుండినను, ఈ అవయవము లన్నిటికిని ఒక్కటేపని యేలాగు ఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకని కొకరము ప్రత్యేకముగా అవయవ ములై యున్నాము" అని రోమా 12:4లో పౌలు వ్రాసెను.

ప్రతి స్థానిక సంఘమునకు క్రీస్తు శిరస్సుయి యుండగా, సంఘము యొక్క ఆత్మీయ, శరీర అవుసరములను తీర్చుట కొరకు, సంఘ బాధ్యతలను సక్రమముగా నిర్వర్తించుట కొరకు, వాక్యార్థత గలిగిన సభ్యులను పెద్దలుగను (Elders), పరిచారకులుగను (Deacons) నియ మింపవలెను. సభ్యుల ఆత్మలను పెద్దలు సన్మార్గమున నడిపించవలెను (హెబ్రీ 13:7). పరిచారకులయితే సంఘము యొక్క భౌతిక అవుసరములను సరిదిద్దవలయును (అపొ.కా.6). క్రొత్త నిబంధనను మనము బాగుగా చదివిన యెడల ప్రతి స్థానిక సంఘములోను పెద్దలు, పరిచారకులు, అంటే ఇద్దరు గాని అంతకంటె ఎక్కువ మందిగాని ఉండవలెనని బహువచనమునే వాక్యము బోధించుచున్నది. గనుక సంఘములో ఒక్కడే పెద్దగాని, పరిచారకుడు గాని ఎన్నడు ఉండరాదు. ఒక స్థానిక సంఘ పెద్దలు పరిచారకులు మరియొక సంఘముపైని గాని, లేదా అనేక సంఘ ములపైని గాని అధికారమును కలిగిన వారు కాదు. ప్రతి స్థానిక సంఘ ములపైనిగాని అధికార మును కలిగిన వారు కాదు. ప్రతి స్థానిక సంఘము క్రీస్తు నందు స్వాతంత్ర్యము కలిగియున్నదని మరిచిపోరాదు. స్థానిక సంఘములన్ని యును ప్రేమ, విశ్వాసము, సహవాస మను వాటిచేత క్రీస్తు నందు ఏకమై యున్నవి.

క్రొత్త నిబంధనలో సంఘ పెద్ద, సంఘ కాపరి, సంఘ అధ్యక్షుడు అను పదములు అంటే Elder, Pastor, Bishop అను పదములు ఒకే ఒక పదవిని సూచించుచున్నవి. వారు సంఘ మందు నిర్వర్తించవలసిన బాధ్యతలను ఈ పదములు సూచించుచున్నవి గాని అవి వారికి ఇయ్యబడిన బిరుదులు కావు.

ఈనాడు 'పాస్టర్' అని, 'బిషప్' అని బిరుదులు ధరించుకొనిన వారికి క్రొత్త నిబంధన సూచించు బాధ్యతలకును ఆకాశమునకు భూమికి ఎంత తేడా ఉన్నదో అంత తేడా యున్నది.

సంఘ పెద్దలుగా లేక కాపరులుగా లేక అధ్యక్షులుగా నియమింపబడు వారికి 1 తిమోతి 3వ అధ్యాయములోను, తీతు మొదటి అధ్యాయములోను పరిశుద్ధాత్ముడు కొన్ని అర్హతలను సూచించెను. ఆ అర్హతలు గలవారు సంఘమందున్న యెడల, అట్టివారు మాత్రమే పెద్దలు, పరిచారకులుగా స్థానిక సంఘముచే నియమింపబడవలెను ఇప్పుడు 1 తిమోతి 3:1-7ను చదువుకొందాము: "అధ్యక్షుడగువాడు నిందారహితుడును, ఏకపత్నీ పురుషుడును, మితానుభవుడును, స్వస్థ బుద్ధిగల వాడును, మర్యాదస్థుడను, అతిథి ప్రియుడును, బోధింపతగినవాడై యుండి, మద్యపానియు, కొట్టువాడును కాక, సాత్వికుడును, జగడ మాడనివాడును, ధనాపేక్ష లేని వాడునై సంపూర్ణ మాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరుచుకొనుచు తన యింటివారిని బాగుగా ఏలువాడునై యుండవలెను. ఎవడైనను తన యింటివారిని ఏలనేరకపోయిన యెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును? అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షావిధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై యుండకూడదు. మరియు అతడు నిందపాలై అపవాది ఉరిలో పడిపోకుండునట్లు సంఘమునకు వెలుపటి వారి చేత మంచి సాక్ష్యము పొందినవాడై యుండవలెను". సంఘ కాపరులకు (పెద్దలకు) ఉండవలసిన ఈ అర్హతలను తీతు 1:5-9లో పౌలు మరల వ్రాసెను. ఈ అర్హతలు గలిగినవారే సంఘములో పెద్దలుగా నియమింపబడవలెను. ఒకే సంఘమందు ఒకే ఒక్క మనుష్యుడు పెద్దగా లేక కాపరిగా యుండుట దైవవాక్య విరుద్ధమని మీరు గమనించవలెను.

సంఘమందు వాక్యాన్ని బోధించువారు, బోధకులు లేక సువార్తికులే గాని వారు సాధారణముగా సంఘ కాపరులు కాదు. పాదిరి అను పదము మన తెలుగు బైబిలులో మాత్రము లేదు. గనుక సంఘమునకు వాక్య పరిచర్య చేయువారినట్లు పిలుచుట వాక్య ప్రకారము సరియైనది కాదు.

పెద్దలతో కలసి పనిచేయుటకు సంఘమందు పరిచారకులను కూడ నియమింపవలెను. వారికుండవలసిన అర్హతలను గూర్చి ఇట్లు వ్రాయబడి యున్నది: "పరిచారకులు మాన్యులై యుండి ద్విమనస్కులను, మిగులుద్యపానాసక్

లును, దుర్లాభము నపేక్షించువారునై యుండక, విశ్వాసమర్మమును పవిత్రమైన మనస్సాక్షితో గైకొనువారై యుండవలెను. మరియు వారు మొదట పరీక్షింపబడ వలెను. తరువాత వారు అనింద్యులైతే పరిచారకులుగా ఉండ వచ్చును. పరిచారకులు ఏకపత్నీ పురుష లును, తమపిల్ల లను తమ యింటివారిని బాగుగా ఏలువారునై యుండవలెను. పరిచారకులై యుండి ఆ పనిని బాగుగా నెరవేర్చిన వారు మంచి పదవిని సంపాదించుకొని క్రీస్తు యేసు నందలి విశ్వాసమందు బహు ధైర్యము గల వారగుదురు" (1 తిమో 3:8-13).

దేవుడు తన సంఘమునకు ఏర్ప రచిన ప్రభుత్వ పద్ధతి యిది. ప్రతి స్థానిక సంఘమందు పెద్దలు, పరిచారకులు ఉండగా క్రీస్తు దానికి శిరస్సయి యున్నారు. వారి నడిపింపు చొప్పుననే బోధకులు, ఉపదేశకులు, సభ్యులు నడుచుకొనవలెను. ప్రభువు దృష్టిలో ప్రతిస్థానిక సంఘము స్వయంపాలనను కలిగి, మిగిలిన వాటి నుండి స్వతంత్రత కలిగి యున్నది. స్థానిక సంఘములన్ని యును మానవ కల్పిత నియమములతో కాక ప్రేమతో పరస్పరము బంధింపబడి యున్నవి. అందువలన అవి ఒకదానితో నొకటి సహవాసము కలిగి, కలసి కృషిచేయును. అవన్నియును క్రీస్తు నందు ఏకమై యున్నవి.

ఒక పోపుగాని, బిషప్ గాని లేదా మానవుడు గాని క్రీస్తు సంఘమునకు శిరస్సుగా నియమింపబడలేదు. క్రీస్తు తన సంఘమునకు శిరస్సు, అయితే ఆయా బిరుదులను ధరించుకొని అధికారము చెలాయించువారు తమ ఘనతనే కోరు కొనుచున్నారు గాని క్రీస్తు ఘనతను కాదు. అట్టి "వారి జోలికి పోకుడి; వారు గ్రుడ్డివారై యుండి గ్రుడ్డివారికి త్రోవ చూపువారు. గ్రుడ్డివారు గ్రుడ్డివానికి త్రోవ చూపిన యెడల వారిద్దరు గుంటలో పడుదురు గదా" అని మత్తయి 15:14లో క్రీస్తు బోధించెను. "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" అని యేసు బోధించెను. నీవు పరలోకములో చేరాలంటే క్రీస్తునే వెంబడింపవలెను గాని ఒక మానవుని కాదు సుమా!

# అపవాది యొక్క శీలము

(The Character of Satan)

అపవాది యొక్క తత్వమును గ్రహించుకొను నిమిత్తము రెండు మార్గములున్నవి. అతడు చేయుపనులను బట్టి, ఉపయోగించు తంత్రములనుబట్టి, పనిచేయు విధానమును బట్టి సాతాను యొక్క తత్వమును మనము అర్ధము చేసికొన గలము. తరువాత బైబిలులో దేవుడు అతనికిచ్చి నామములనుబట్టి అతని తత్వమును మనము అర్ధము చేసికొనగలము. "సాతాను తంత్రములను మనము ఎరుగని వారము కాదు" అని అపొ.పౌలు 2 కొరింధీ 2:11లో వ్రాసియున్నాడు. దీనినిబట్టి ప్రతి క్రైస్తవుడు అపవాదిచే మోసగింపబడకుండునట్లు అపవాది యొక్క తంత్రములను, తత్వమును ఎరిగినవాడై యుండవలె నని గోచరమగు చున్నది.

అపవాది దేవుని దేవునిగా ఎంచుటకు, అంగీకరించుటకు మొదట నిరాకరించెను. తానే మహోన్నతునితో సమానముగా ఉండవలెనని కోరినట్లు యెషయా 14:12-14లో వ్రాయబడి యున్నది. అతడు పాపములోబడి పతనమైనపుడు ఆకాశ నక్షత్రములలో అనగా దేవుని దూతలలో మూడవ భాగము తనతో కూడ ఈడ్చుకొని పతనమయ్యేనని ప్రకటన 12:4 వలన మనకు తెలియు చున్నది. ఆదినము నుండియు అతడు పాపము చేయువాడు (యోహాను 8:44). ఏదెను వనములో అతడు దేవుని కించపరచి మన ఆదిమ తలిదండ్రులు దేవునికి అవిధేయులగు నట్లుగా వారికి సలహా నిచ్చెను (ఆది 3:1-5). యోబు దేవుని నుండి పొందుచున్న దీవెనలనుబట్టి మాత్రమే అతడు దేవునికి నమ్మకముగా యున్నాడని చెప్పి సాతానుడు దేవుని వెక్కిరించ బోయెను (యోబు 1:9, 10). యోబును శోధించుటకు దేవుడు అనుమతినియ్యగా అపవాది యోబుపైకి రకరకములైన ఘో విపత్తులను లేవదీసెను. సాతానుడ ఇశ్రాయేలునకు విరోధముగా లేచెను ( దినవృ 21:1). అతడు జనములన దేశములను పడగొట్టును (యెషయ 14:12). అతడు భూమిని కంపింపజే రాజ్యములను వణకించెను (యెషయ 14:16). ఆయా జనాంగముల మధ లేనిపోని విప్లవములు, విపత్తులు లేవదీ అతడు ఈ క్రియలను జరిగించును అతడు లోకమును అడవిగా చేసి దా పట్టణములను పాడు చేయున

(యెషయా 14:17).

సాతానుడు దేవుని కుమారుడైన క్రీస్తును శోధించెను. శోధన ద్వారా అతడాయనపై విజయము సాధించ గోరెను గాని అతడు దేవుని కుమారుని లొంగదీయ లేకపోయెను (లూకా 4:1-13). పదునెనిమిది ఏండ్ల నుండి అతడు ఒక స్త్రీని బలహీన పరచి బంధించెను. అయితే ఒక విశ్రాంతి దినమున యేసు ఆమెను స్వస్థపరచి ఆమెను పట్టిన అపవిత్రాత్మను వెళ్ళ గొట్టగా సమాజ మందిరపు అధికారి ద్వారా సాతానుడు తనకోపమును బయలు పరచెను. "యేసు విశ్రాంతి దినమున స్వస్థపరచినందున ఆసమాజ మందిరపు అధికారి కోపముతో మండి పడి, పనిచేయదగిన ఆరు దినములు కలవు గనుక ఆ దినములలోనే వచ్చి స్వస్థత పొందుడి; విశ్రాంతి దినమున రావద్దని చెప్పెను. అందుకు ప్రభువు వేషధారులారా మీలో ప్రతివాడును విశ్రాంతి దినమున తన యెద్దునైనను గాడిదనైనను గాడియొద్ద నుండి విప్పితోలుకొనిపోయి నీళ్ళు పెట్టును గదా, ఇదిగో పదునెనిమిది ఏండ్ల నుండి సాతాను బంధించిన అబ్రహాము కుమార్తె యైన యీమెను విశ్రాంతి దినమందు ఈకట్ల నుండి విడిపింపదగదా? యని అతనితో చెప్పెను" (లూకా 13:10-16).

యేసును అప్పగింపవలెనని ఇస్కరియోతు యూదా హృదయములో అపవాది ఆలోచన పుట్టించెను (యోహాను 13:12). క్రీస్తు సువార్త బోధింపబడు చుండగా దాని ప్రకాశము కనబడకుండు నట్లు అపవాది అవిశ్వాసుల మనోనేత్ర ములకు గ్రుడ్డి తనము కలుగజేయును (2 కొరింథీ 4:3,4). సువార్తను వినినవారు విశ్వసించి రక్షింపబడకుండు నట్లు అపవాది వారి హృదయములలో నుండి వాక్యమును ఎత్తికొనిపోవును (లూకా 8:12). అతడు మరణ శక్తిని కలిగినవాడు గనుక దానిని దుర్వి నియోగము చేసెను (హెబ్రీ 2:14). సాతానుడు యెవని మ్రింగుదునాయని గర్జించు సింహమువలె వెదకుచు తిరుగు చుండును (1 పేతు 5:8).

అపవాదికి పరిచారకులు లేక పోలేదు. "ఇది ఆశ్చర్యము కాదు; సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొను చున్నాడు. గనుక వారి పరిచారకులును నీతిపరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతి కాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును" అని 2 కొరింథీ 11:14, 15లో వ్రాయబడి యున్నది. అపవాదికి లోబడు ఆత్మలు, దురాత్మలు, దయ్యములు అనేకములు న్నవి. నిజానికి వాడు దయ్యములకు అధిపతియని చెప్పబడినది (లూకా

11:15). అపవాదియు అతని దూతలు నిత్యాగ్నిలోనికి పోవుదురని మత్తయి 25:41లో యేసు చెప్పెను గనుక అపవాదికి దూతలు కూడ లేకపోలేదు.

సాతానుడు మానవుని హృదయమును లోబరచుకొనును ఇస్కరియోతు యూదా హృదయములో అపవాది ఆలోచన పుట్టించెనని వ్రాయబడి యున్నది (యోహాను 13:2). క్రీస్తు సంఘము ప్రారంభమైన మొదటి దినాల్లోనే సంఘ సభ్యుల హృదయములలో ప్రవేశించి సాతానుడు సంఘ పవిత్రతను పాడు చేయనుద్దేశించెను. అననీయ సప్పీరా అను దంపతులు తమ పొలమును అమ్మి దాని వెలలో కొంత దాచుకొని కొంత తెచ్చి అపొస్తులుల పాదముల యొద్ద పెట్టిరి. అపొ. పేతురు అననీయను చూచి, "నీ భూమి వెలలో కొంత దాచుకొని పరిశుద్ధాత్మను మోస పుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయమును ప్రేరేపించెను?" అని యడిగెను (అపొ.కా. 5:1-3). మానవుల హృదయములలో చెడ్డ విత్తనములను సాతానుడు విత్తును (మత్తయి 13:25, 39).

సాతానుడు కుయుక్తి చేత మానవులను మోసగించును. అయినను సాతాను తంత్రములను మనము ఎరుగని వారముకాము. సాతానుడు దేవుని సేవకుల పనికి అభ్యంతరము కలుగజేయును. థెస్సలోనీకయులకు పౌలు ఇట్లు వ్రాసెను: "కాబట్టి మేము మీ యొద్దకు రావలెనని యుంటిమి; పౌలను నేను పలుమారులు రావలెనని యుంటిని గాని సాతాను మమ్మును అభ్యంతరపరచెను" (1 థెస్స 2:18). సాతానుడు హింసించును. "ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవు చున్నాడు. పది దినములు శ్రమ కలుగును; మరణము వరకు నమ్మకముగా ఉండుము. నేను నీకు జీవకిరీటమిచ్చెదను" అని ప్రకటన 2:10లో వ్రాయబడి యున్నది.

సాతానుడు నిందించును. అతడు రాత్రింబగళ్ళు మన దేవుని యెదుట మన సహోదరుల మీద నేరము మోసపువాడని ప్రకటన 12:10లో వ్రాయబడి యున్నది. సాతానుడు మనుష్యులను పీడించును. యేసు ఈ లోకములో యున్నప్పుడు "దేవుడాయనకు తోడై యుండెను గనుక ఆయన మేలు చేయుచు అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించు చుండెను" (అపొ.కా.10:38). అపవాది లేక సాతానుడు మనుష్యుల ఆత్మలను కోరును (లూకా 22:31). ఈలోకములో యున్న

సమస్త విగ్రహారాధకు మూలము సాతానుడే. "లోకమందు విగ్రహము వట్టిదనియు ఒక్కడే దేవుడు తప్ప వేరొక దేవుడు లేడనియు ఎరుగుదుము. దేవత లనబడినవారు ప్రభువులనబడినవారు అనేకులున్నారు. ఆకాశ మందైనను భూమిమీదనైనను దేవతలనబడినవి యున్నను మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి" (1 కొరింథి 8:5-6).

సాతానుడు ఆదిమపాపి. పాపులం దరికీ ప్రధాని యతడు. అందరికంటె ఎక్కువగా అతడు పాపమును జరిగించును. సాతాను పాపము యొక్క అధోగతిని దేవుడు మాత్రమే లెక్క కట్టగలిగినవాడు.

బైబిలులో సాతానుడు వివిధ నామములతో వర్ణింపబడి యున్నాడు. సాతాను అను పేరును మనమందరము ఎరిగినదే. సాతాను అనగా అపవాదియని అర్ధము. అతడు మన ప్రత్యర్ధి. నాశనమును కలిగించువాడు, కాచుకొని యుండువాడని యర్ధము (జెకర్యా 3:1). అతడు మన విరోధి. "మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగు చున్నాడు" అని అపో. పేతురు వ్రాసెను (1 పేతురు 5:8). "హెబ్రీ భాషలో వానికి అబద్దోనని పేరు. గ్రీసు దేశపు భాషలో వాని పేరు అపొల్లుయోను. ఈ రెండింటికి నాశనము చేయువాడని యర్ధము (ప్రకటన 9:11).

సాతాను అపవిత్రాత్మయని, దయ్యముల యధిపతి యనికూడ పిలువబడెను. అతడు నేరారోపణ చేయువాడు. నిందించువాడు. అతడు యెర్రని మహా ఘట సర్పమని ప్రకటన 12:3లో వర్ణించబడెను. అతడు ఘట సర్పము, సర్పము అనికూడ చెప్పబడెను. సర్పమనగా కుయుక్తిగలది, మోసగించునది అని యర్ధము. "సర్పముతన కుయుక్తి చేత హవ్వను మోసపరచినట్లు మీమనస్సులను చెరుపబడి క్రీస్తు యెడల నున్న సరళత నుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నానని" పౌలు కొరింధీయులకు వ్రాసెను (2 కొరింథీ 11:3). సాతానుడు తంత్రగొండి. అందువలన "మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి" యని ఎఫెసీ 6:11లో మనకొక హెచ్చరిక ఈయబడినది. సాతానుడు బయల్జెబూలు అను పేరునుకూడ కలిగి యున్నాడు (మార్కు 3:20-30). బయల్జెబూలు అను పేరు పురాతన కనానీయుల దేవతయగు బయలు దేవత నుండి ఉద్భవించినది. బయల్జెబూలు

అనగా దయ్యముల యధిపతి, కుయుక్తి కుట్రలకు ప్రభువు, ఈగలకు ప్రభువు అని యర్థము.

ఇంగ్లీషు బైబిలులో సాతానుడు లూసిఫర్ అనికూడ పిలువబడెను (యెషయా 14:12; లూకా 10:18). లూసిఫర్ అనగా తేజోనక్షత్రమని, వేకువచుక్క యని మన తెలుగు బైబిలులో అనువదించబడినది. సాతానుడు బెలియాలు అని కూడ పిలువబడెను (2 కొరింథి 6:15). బెలియాలు అనగా ప్రయోజనము లేనివాడు, దుష్టుడు, పనికిమాలినవాడు. ఎందుకు పనికి రాకుండా శిథిలమై పోయినవాడు. నాశనమైపోయినవాడని యర్థము (ద్వితీ 13:13). న్యాయాధి 19:2;1 రాజులు 21:10, 13; 1 దినవృ 13:7).

సాతానుడు సర్వలోకమును మోసపుచ్చువాడు. "కాగా సర్వలోకమును మోసపుచ్చుచు అపవాదియనియు సాతాననియు పేరు గల ఆది సర్పమైన ఆమహాఘట సర్పము పడద్రోయబడెను" అని ప్రకటన 12:9లో వ్రాయబడి యున్నది. అతడు వాయు మండల సంబంధమైన అధిపతియని ఎఫెసీ 2:2లో చెప్పబడినది. ఆకాశములో యున్న వాయువు లంతా దయ్యములతో నిండియుండెనని మన పూర్వీకులలో అనేకుల భావించిరి. సాతానుడు ఈయుగ సంబంధమైన దేవతయని 2 కొరింథీ 4:4లో చెప్పబడినది. సాతానుడు దుష్టుడు అనికూడ చెప్పబడినది (ఎఫెసీ 6:16, 1 యోహాను 2:13). అతడు దుష్టుడు కఠినాత్ముడు, గర్వాంధుడు. తన అధీనతలో యున్న ప్రతివానిపైని ఈ గుణములనతడు ప్రయోగించును. అందు వలననే సాతానుకు, పాపమునకులోనైన వాడు అంతకంతకు అధోగతికి పోవును. నాశనమగును. నాశనము చేయుటయే అతని కర్తవ్యము. "పాపము చేయు ప్రతి వాడును పాపమునకు దాసుడు అని" యేసుప్రభువు చెప్పెను (యోహాను 8:34). అపవాది నాశనము చేయువాడైతే యేసుక్రీస్తు రక్షించువాడు. యేసు అనగా రక్షకుడని యర్థము (మత్తయి 1:21). యేసుక్రీస్తు యొక్క సహాయము లేనిదే యెవడును పాపము నుండి రక్షింపబడ జాలడు. క్రీస్తు తన రక్షణ సహాయమును మనకు ఈనాడు యెల్లప్పుడు కూడ ఉచితముగానే దయచేయు చున్నాడు. మన పాప విమోచన క్రయధనమును సిలువలో మనకు బదులుగా ఆయన చెల్లించి యున్నాడు.

ఈనాడు నీవు అపవాది బంధకముల నుండి విడుదల పొందగోరుచున్న యెడల యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుము.

పాపముల విషయమై మారుమనస్సు
ొందుము, యేసును నీ నోటితో
ప్పుకొని పాపక్షమాపణ నిమిత్తము
బాప్తిస్మము పొందుము. క్రీస్తు సంఘ సభ్యుడవై దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గముతో అపవాది నెదిరించుము!!

- జాషువా గూటం

# లోకము యొక్క వెలుగు

(The Light of the World)

మన ప్రభువైన యేసు ఈ
ాలోకంలో నరావ తారిగా యుండిన
సములలో ఆయన, తాను లోకమునకు
లుగునని ప్రకటించు కొనిన మాట
యన బిడ్డలమైన మనకెంతో ఆనంద
యకముగను, అనుసరణీయముగను
ున్నది. "నేను లోకమునకు వెలుగును.
్ను వెంబడించు వాడు చీకటిలో
ుచక, జీవపు వెలుగు కలిగి యుండు
ి వారితో చెప్పెను (యోహాను 8:12).
యన చెప్పిన ఈ మాట కేవలము
దార్థమైనదియు, పూర్తిగా నమ్మదగి
ియు, అనుసరణీయమైన దియునై
ున్నది. ఆయన కొండమీద చేసిన
సంగములో కొన్ని విషయాలతో
ిపోల్చి చెప్పుటకు మనము
ునించుదము.

మీరు లోకమునకు వెలుగై
ున్నారు; కొండమీద నుండు పట్టణము
మరుగై యుండనేరదు. మనుష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు. కాని అది యింట నుండు వారికందరికి వెలుగిచ్చుటకై దీపస్థంభము మీదనే పెట్టుదురు. మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి (మత్తయి 5:14-16). మన ప్రభువైన యేసు ఈ మాటలు చెప్పినది పాండిత్యము బాగుగా కలిగిన వారికిగాని, రాజకీయములలో తలనెరిసిన వారికి గాని, సాంఘికముగ ప్రసిద్ధి కెక్కిన వారికి గాని కాదు, గాని అతి మిక్కిలి సామాన్యులైన ఆయన శిష్యులకు, ఆయనను వెంబడించుచున్న స్త్రీ పురుషులకు, ఆయన మాటలు విని వాటిని అంగీకరించుచున్న వారితోను అనగా క్రైస్తవులైన వారితోను చెప్పెను.

మీరు లోకమునకు వెలుగై యున్నారని ఆయన చెప్పిన గంభీరమైన మాటకును గూర్చి కొంచెము పరిశీలనగ తెలిసి కొందము. మీరు లోకమునకు వెలుగై యున్నారని చెప్పెను గాని ఏదో యొక దినమున మీరు లోకమునకు వెలుగై యుంటారని ఆయన చెప్పలేదు. క్రైస్తవులైన వారు ఇప్పుడే వెలుగై యుండాలి. ఎప్పుడు కూడ లోకమునకు వెలుగు గానే యుండాలి. వెలగై యుండాలని ప్రభువు చెప్పిన మాటను మనము బాగుగా గ్రహించు కొనుట కొరకు ముందుగా వెలుగును గూర్చి కొన్ని విషయాలు తెలిసికొందము.

**వెలుగు ప్రకాశింపజేయును :** దీపస్తంభము తన కాంతికిరణములను సముద్రపు అలల గుండా ప్రసరింపజేసి ఓడలు ప్రమాదము నుండి తప్పింపబడుటకు సహాయపడు చున్నది. విమాన యాన కేంద్రములలో విమానములు తిరుగు మార్గమును మిక్కిలి ప్రకాశవంతముగ చేయుట ద్వారా నిరపాయకరముగ తిరుగు మార్గమునకు మిక్కిలి తోడ్పడు చున్నది. పది నాణెములలో ఒక నాణెమును పోగొట్టు కొనిన స్త్రీ దీపము వెలిగింది ఆ నాణెము దొరకు వరకు వెదకెను (లూకా 15:8). సమస్తమును ఖండింపబడి వెలుగు చేత ప్రత్యేక్ష

పరచబడును. ప్రత్యక్ష పరచబడు న
యేది? అది వెలుగే గదా (ఎఫెసీ 5:13
నీ వాక్యము నాపాదము లకు దీపము
నా త్రోవకు వెలుగై యున్నది (కీర్తన
119:105). వెలుగు ప్రకాశించి నపు
చీకటి తొలగిపోవును. లోకమంతయ
పాపమనే చీకటితో నిండి యున్న
అపొస్తలుడైన పౌలు కొలస్సీయులకు
విధంగా చెప్పుచున్నాడు. ఆయ
మనలను అంధకార సంబంధమై
అధికారములో నుండి విడుదల చే
తాను ప్రేమించిన తన కుమారు
యొక్క రాజ్యనివాసులుగ చేసెను (కొల
1:13). అయితే మీరు చీకటి లోను
ఆశ్చర్యకరమైన తన వెలుగు లో
మిమ్మును పిలిచిన వాని గుణాతిశయ
లను ప్రచురము చేయు నిమిత్తము, ఏ
రచబడిన వంశము, రాజులైన యా
సమూహమును, పరిశుద్ధ జనము
దేవుని సొత్తయిన ప్రజలునై యున్నా
(1 పేతురు 2:9). మీరీలాగున రక్షింప
మన ప్రభువైన యేసుక్రీస్తు యొ
మహిమను పొందవలెనని, ఆయన
సువార్త వలన మిమ్మును పిలిచెను (
థెస్స 2:14). ఇది సువార్త ప్రకటించ
ద్వారానే కలుగును. వాక్యము బోధి
ప్రజలకు సువార్త ప్రకటించుట ద్వా
దీపము వెలిగించిన చీకటి తొలగిపో

తిగా ప్రజలలోని ఆత్మీయ చీకటి
లగిపోవును. దేవుని స్వరూపియై
యున్న క్రీస్తు మహిమను కనుబరుచు
వార్త ప్రకాశము వారికి ప్రకాశింప
ండు. నిమిత్తము, ఈ యుగ సంబంధ
న దేవత అవిశ్వాసులైన వారి
నోనేత్రములకు గ్రుడ్డి తనముగ
ుగజేసెను (11 కొరింధి 4:4). సువార్త
నుష్యులకు వెలుగును వేడిని పుట్టిం
ను. ఉత్సాహ పరచును. సౌఖ్యముగ
ుండుటకు తోడ్పడును. శరీరమునకు
స్థత చేకూర్చును. నిప్పు, దాని యొక్క
ుతురు శరీరమునకు వేడిని కలుగజేసి
ంచి ఉత్సాహాన్ని, స్వస్థతను, నెమ్మదిని
ుగజేయును. అనారోగ్యముతో
ుండినపుడు సూర్య కిరణముల నుండి
ుగు వెలుతురు వేడినిపుట్టించి
స్థతను ఆరోగ్యాన్ని కలిగించును. నీ
వకునికి దయ చేయబడిన మాట
పకము చేసికొనుము. దాని వలన నీవు
కు నిరీక్షణ పుట్టించి యున్నావు
ర్తనలు 119:49). నీ శాసనములు
కు హృదయా నందకరములు. అవి
కు నిత్యస్వాస్థ్యముగ భావించు
న్నాను (కీర్తనలు 119:111). నీ
్మశాస్త్రమును ప్రేమించు వారికి ఎంతో
మ్మదిగలదు. వారు తూలి తొట్రిల్లుటకు
రణమేదియు లేదు (కీర్తనలు
9:165).

**వెలుగు నడిపించును :** నిర్గమ కాండములో ఇశ్రాయేలీయులు పగలు మేఘ స్థంభము ద్వారాను, రాత్రి అగ్ని స్థంభము ద్వారాను నడిపింపబడి నట్లు మనము చూస్తాము. బాలుడైన యేసును దర్శించుటకు జ్ఞానులు నక్షత్రము ద్వారా నడిపింపబడిరి (మత్తయి 2:9). బైబిలు మనలను ఎంతో బాగుగ నడిపించును (11 తిమోతి 3:16-17; 11 పేతురు 1:31). క్రైస్తవులైన వారు యితరులను మన రక్షకుడైన యేసుక్రీస్తు వైపు నడిపించాలి. మీరు సర్వలోకమునకు వెళ్లి, సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింప బడును. నమ్మనివానికి శిక్ష విధింప బడును (మార్కు 16:15-16).

**త్యాగపూరితమైన క్రియ ద్వారా వెలుగు కలుగును :** దీపము, క్రొవ్వువత్తి, కట్టెలు యివి కరిగి, ఖర్చయి మనకు వెలుగును వేడిని యిచ్చును. క్రైస్తవులు కూడ అట్టి త్యాగపూరితమైన జీవితములను జీవించ వలసిన వారై యున్నారు (రోమా 12:1-2). సజీవ యాగములుగ దేవుని బిడ్డలైన వారు తమ శరీరములను సమర్పించుకొని, మరణము వరకు నమ్మకముగ ఆయన కొరకు జీవించవలెను (ప్రకటన 2:10). క్రైస్తవులైన వారు సహోదరుల కొరకు ప్రాణము పెట్టబద్ధులై యుండాలి. ఆయన

మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీని వలన ప్రేమ యెట్టిదని తెలిసికొను చున్నాము. మనము కూడ సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్టబద్ధులమై యున్నాము (1 యోహాను 3:16).

**వెలుగు జ్ఞానమునకు మూలము :**

చీకటిలో వెలుగు ప్రకాశించుమని ఆజ్ఞాపించిన దేవుడు ఆయన మహిమను మనము యేసు ముఖములో చూడ గల్గిన జ్ఞానమును కలిగించును (11 కొరింథి 4:6). క్రీస్తు బిడ్డలముగ, ఆయన సంఘముగ మనము నిర్వర్తింప వలసిన మన ముఖ్యమైన బాధ్యత సువార్తను ప్రకటించుట. మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి (మార్కు 16:15) (మత్తయి 28:19-20; లూకా 24:47; అపొ.కా. 118; రోమా 1:8; కొలస్స 1:23). ఈ వాక్య భాగములు దయచేసి చదవండి. మనము క్రీస్తు యేసు అను వెలుగును గూర్చి ప్రకటింప వలసిన వారమై యున్నాము.

**వెలుగు మేల్కొలుపు నిచ్చును :**

మనము రాత్రి నిద్రించిన తరువాత వెలుగు కిరణములు మన కిటికీ గుండా ప్రసరించినప్పుడు మనము మేల్కొందుము. నిద్రించుచున్న నీవు మేల్కొని మృతులలో నుండి లెమ్ము. క్రీస్తు నీ మీద ప్రకాశించునని ఆయన చెప్పుచున్నా(డు) (ఎఫెసీ 5:14). అనేకులు పాపాంధకా(రము)ములో పడి నశించిపోవు చు(న్న) సమయములో దేవుని బిడ్డలమైన మన(ము) సువార్త వెలుగును ప్రకాశింపజేయుట(కు) సంసిద్ధులను కావలెను.

వెలుగు ద్వారా నిప్పును తయా(రు) చేయుటకు వీల్పడును. ఉదా:- ఒ(క) కాగితముపై భూతద్దము ద్వారా సూ(ర్య) కిరణములను కొంత సేపు ప్రసరిం(ప) జేసినచో ఆ కాగితము నుండి నిప్(పు) మంట వచ్చును. 2005 సం॥ల క్రింద మన ప్రియ ప్రభువైన యేసు ద్వా(రా) లోకమునకు కలిగిన వెలుగు యింకన(ు) ఆయన యందు విశ్వాస ముంచిన అనే(క) ఆత్మలను వెలిగించుచు మండింప చేయ(ు) చున్నది (1 కొరింధి 1:26-29).

**వెలుగు చురుకైనది, వేగము గలది**

వెలుగు సెకనుకు 1,86,000 మైళ్(ళు) ప్రయాణము చేయును. క్రైస్తవులు దేవు(ని) వాక్యము వినువారు మాత్రమే అం(తే) యుండక వాక్యప్రకారము చేయుట(లో) చురుకుదనము కలిగి యుండవలె(ను) (యాకోబు 1:22). సర్వలోకమునకు వె(ళ్లి) సర్వసృష్టికి సువార్త ప్రకటించు(చు) బోధించుటలో నిస్స్వార్ధమైన ప(ని) చేయుటలో నిమగ్నులై యుండాలి (1 తిమోతి 4:2). క్రైస్తవులు లోకమున...

లుగై యుండాలి. ఆ వెలుగు లోనికి నేక మందిని ఆకర్షించే వారుగా యుండాలి. లోక మంతటిని రక్షించుట కొరకు మన ప్రభువైన యేసు ఆయన ప్రాణము నర్పించెను (యోహాను 4:42; హెబ్రీ 2:9).

జెస్సీ సలోమి, కాకినాడ.

# క్రైస్తవ గృహమందలి పిల్లల విధులు

పిల్లలూ! విధులు గురించి నేర్చు బోయే ముందు అసలు 'విధి' అంటే మిటో తెల్సుకుందాము. 'విధి' అనగా ప్పనిసరిగా చేయవలసిన క్రియ అని ర్థము. కావున క్రైస్తవ గృహమందలి ల్లల విధులు అంటే క్రైస్తవ గృహములో ల్లలు తప్పని సరిగా చేయవలసిన యలు అని వేరేగా చెప్పనవసరం దనుకుంటా! ఇకపోతే అసలు షయానికొద్దాం. దేవుడు పిల్లలు కిచ్చిన ధులు.

### 1. తల్లిదండ్రులకు లోబడవలెను:

ాధరణముగా పిల్లలు తండ్రికి మాత్రమే ోబడి, తల్లి మాటను నిర్లక్ష్యము యుదురు. కానీ దేవుడు తల్లిదండ్రులకు రువురికే తప్పని సరిగా లోబడవలెనని జ్ఞాపించు చున్నాడు (ఎఫెసీ 6:1-3). స్తు తల్లిదండ్రులకు లోబడి జీవించెనని, నుష్యుల దయలో, దేవుని దయలో, యస్సులో, జ్ఞానములో వర్ధిల్లెనని మనించగలము (లూకా 2 : 51-52). మోషే కూడా పెద్దవాడైనంత వరకూ (నిర్గ 2:9-10) తన తల్లి ఉపదేశములో పెరుగుట వలన ఐగుప్తు ధనము అల్పకాలము పాపభోగమని గుర్తించి దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి ఇశ్రాయేలీయులందరికీ నాయకుడయ్యెను (హెబ్రీ 11:14-26). దీని కంతటికి కారణం తన తల్లి హితోప దేశ వాతవారణంలో పెరుగుటయే. కావున తల్లి బోధను త్రోసివేయరాదు (సామె 1:8).

### ఎందుకు లోబడవలెను?

"లోబడుట" దేవుని ఆజ్ఞ మరియు వాగ్దానముతో కూడిన ఆజ్ఞలలో మొదటిది (ఎఫె 6:1-3). లోబడుట వలన దీర్ఘాయుష్మంతులవుతారు (నిర్గ 20:12). మేలు కలుగును (ఎఫె 6:2). క్షేమము కలుగును (ద్వితి 5:16). సుఖముగా జీవించగలరు (సామె 3:2). శాంతి కలుగును (సామె 3:2). త్రోవను నడచినప్పుడు, పండుకొనునప్పుడు,

మేలు కొనునప్పుడు ఏ అపాయము రాదు (సామె 6:20-22). కావున తల్లిదండ్రులకు లోబడాలి.

**లోబడకపోతే?**

లోబడని వారి విషయములో దేవుడు తీసుకొనిన నిర్ణయము బహు కఠినముగానున్నట్లని పించును. తల్లిదండ్రులను దూషించినా (మార్కు 7:10), కొట్టినా (నిర్గమ 21:15), శపించినా (నిర్గ 21:17) వారికి మరణశిక్ష విధింపవలెనను ఈ ఆజ్ఞను బట్టి తల్లిదండ్రులకు లోబడవలసిన అవసరత (ప్రాముఖ్యత) ఎంతైనా ఉంది అని ఆయన చేసిన కఠినమైన తీర్పులను బట్టి విశదమగుచున్నది. తల్లిదండ్రులను శపించు వారి దీపము కారుచీకటిలో ఆరిపోవుననియూ (సామె 20:20), వారికన్నులు లోయ కాకులచే పెరికి వేయబడుననియూ (సామె 30:17) సత్యవాక్కు తెలుపుచున్నది. కనుక మన దేవుడు రోషము గల దేవుడు (నిర్గ 20:5). ఆయన ఉగ్రత మనమీద రగులు కొనకముందే అన్ని విషయములలో తల్లి దండ్రులకు లోబడియుందము (కొల 3:20).

**2. తల్లిదండ్రులను ఘనపరచవలెను :** రెండవదిగా ఘనపరచుట అనగా సన్మానించుట, గౌరవించుట అని అర్థము. తల్లిదండ్రులు ఘనతకు అర్హులు. వారు ఎటువంటి వారైనా సరే వారి ఘనపరచ వలసిందే. తల్లిదండ్రుల ఘనపరచిన వారిలో సొలొమోను చక్కని ఉదాహరణగా తీసుకొనవచ్చు రాజైన సొలొమోను నొద్దకు తన తల్లియై బెత్షెబ వచ్చినప్పుడు రాజు లేచి ఆమె ఎదురుగా వచ్చి ఆమెకు నమస్కార చేసి సింహాసనము మీద ఆశీనుడై త తల్లి కొరకు ఆసనము ఒకటి వేయింప ఆమె అతని కుడి పార్శ్వమును కూర్చు డెను (1 రాజు 2:19). సొలొ మో రాజైనప్పటికీ తన తల్లిని ఘనపరచిన రీ మనకు ఆదర్శమైనది. పెద్దల ఎదు దీనమనస్సు అనువస్త్రము ధరించుకొను ద్వారా మనలను మనమే అలంకరిం కొని వారిని ఘనపర్చగలము (1పే 5:5). తల్లి దండ్రులను ఘనపరచు ద్వారా దేవుడు మనకు యిచ్చిన బాధ్యత మనము నిర్వరిస్తూ దేవుని మహి పరచుచూ ముందుకు సాగుదాం.

**గృహమందు భక్తి మర్యాదలు క యుండవలెను :** పిల్లలు గృహము ఎల్లప్పుడూ భక్తి మర్యాదలను క పరుస్తూ, తల్లిదండ్రుల ఉపదేశము పెరుగుతూ నిందించుటకు విరో అవకాశమియ్యకుండా జీవించవలెను తిమోతి 5:14). సాధారణముగా పి ద్వారానే తల్లిదండ్రులకు అపకీ

...మానములు వచ్చును. పిల్లలు
...్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తెచ్చు
...మిత్తం వారు ప్రభువు యొక్క
...ధలోనూ, శిక్షణలోనూ పెరగాలి (ఎఫె
...4). దేవుని యందు భయభక్తులు కలిగి
...పతనమును అసహ్యించుకోవాలి
...మె 8:13). దేవుని వాక్యప్రకారము
...ర్తించుట ద్వారా నడతను శుద్ధి
...చుకోవాలి (కీర్త 119:9). అప్పుడు
...్లిదండ్రులకు ఘనత గౌరవము
...ంచును. గృహమందు భక్తిమర్యాదలు
...గి యుండుట ద్వారా సంఘములోనూ
...య భయభక్తులు కలిగి దేవునికి
...తికరమైన సేవ చేయగలము (హెబ్రీ
...:28-29).

**వృద్ధాప్యమున పరామర్శించవలెను:**
...్లిదండ్రులను గౌరవించుట, ఘన
...చుటే కాకుండా వృద్ధాప్యమున కూడా
...రిని పరామర్శింపవలెను. యోసేపు
...ాధిపతి అయినప్పటికీ వృద్ధుడైన తన
...్డ్రిని, సహోదరులను, వారి వారి
...ుంబములకు ఆహారమిచ్చి సంరక్షించి
నాడని (ఆది 47:12) గమనించగలం. మనం తల్లిదండ్రులను సంతోషపెట్టి ఆనంద పరచవలెను (సామె 23:25). వృద్ధాప్యంలో వారిని పరామర్శించుట ద్వారా వారికి ఆనందం కలుగును. వారిని గద్దింపక (1 తిమోతి 5:1), వారి అవసరాలు ప్రేమతో తీర్చునపుడు వారికి సంతోషం కలుగును. ఈ రోజు ఈ స్థితిలో ఉండుటకు కారణం తల్లిదండ్రులని గుర్తించి మనస్థితిని బట్టి తల్లిదండ్రులను ఆదరించవలెను. ఇది ప్రతి బిడ్డ యొక్క విధి. ఈ సమయములో విధి అను మాటకు అర్థము జ్ఞప్తికి తెచ్చుకోండి. ఇది తప్పనిసరిగా చేయవలసిన క్రియ.

కావున విధి నిర్ణయము కాక మునుపే, యెహోవా కోపాగ్ని మన మీదికి రాకమునుపే మనలను శిక్షించుటకు యెహోవా ఉగ్రత దినము రాక మునుపే (జెఫన్యా 2:2). మన విధులు మనము నెరవేర్చుదాము.

**- పలివెల రాజకుమార్, గొల్లపాలెం.**


క్రీస్తు సంఘములు సమర్పించుచున్న 'సత్యవాణి' టి.వి.
కార్యక్రమములను ప్రతి మంగళవారం ఉదయం
6:30 గం॥లకు **MAA** టి.వి. లోను మరియు ప్రతి శనివారం
ఉదయం 6:30 గం॥లకు **'తేజ ఛానల్'** లోను చూడండి.

# సహస్రాబ్ధిస్వామ్యం

(Millenniel Reign)

*(గత సంచిక తరువాయి)*

**రాజు - రాజ్యనివాసులు**

1) "దేవుని రాజ్యము మాటలతో కాదు, శక్తితోనే యున్నది" (1 కొరింధీ 4:20). దేవుని రాజ్యము వస్తుంది అనికాదు గాని వచ్చేయున్నదని ఈ వాక్యం చెబుతోంది.

2) "అన్యాయస్తులు దేవుని రాజ్యానికి వారసులు కారు" (1 కొరింధీ 6:9). వ్యభిచారియైనను అపవిత్రుడైనను విగ్రహారాధికుడైనను క్రీస్తు యొక్కయు, దేవుని యొక్కయు రాజ్యమునకు హక్కు దారుడు కాడు" (ఎఫెసీ 5:5).

3) "క్రీస్తు మనలను ప్రేమించి తన తండ్రియగు దేవునికి రాజ్యముగాను యాజకులనుగాను చేసెను" (ప్రకటన 1:6). "మా దేవునికి వారిని ఒక రాజ్యము గాను యాజకులను గాను చేసితివి" (ప్రకటన 5:14). అందుకనే పేతురు క్రైస్తవులను "ఏర్పరచబడిన వంశము రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధజనమును, దే[...] సొత్తయిన ప్రజలై యున్నారు" అన్నా[...] (1 పేతురు 2:9).

4) "మీ సహోదరుడను రాజ్యము[...] పాలివాడను" అని అపొస్తలు[...] యోహాను చెప్పాడు (ప్రకటన 1:[...] రాజ్యము స్థాపించబడి యున్నది. కా[...] యోహాను దానిలో పాలివాడు కాగల్గా[...] ఉనికిలేని సంస్థలో ఒకడెట్లు భాగస్[...] కాగలడు?

5) "ఆయన మనలను అంధ[...] సంబంధమైన అధికారము న[...] విడుదల చేసి తాను ప్రేమించిన [...] ప్రియకుమారుని యొక్క రాజ్య [...] సులనుగా చేసెను" (కొలస్స 1:1[...] అపొస్తలుడైన పౌలుతో సహా మొదటి [...] బ్ధమందలి క్రైస్తవులందరు రాజ్యనివా[...] యుండిరని ఈ వాక్యం ఉద్ఘాటిస్తో[...] రాజ్యములేకుండా వారెట్లు ర[...] నివాసులయ్యారు? రాజ్యనివాసు [...] చేస్తాడు అని అనలేదు గాని ర[...]

రాసులనుగా చేసాడు అని చెప్పాడు.

6) "దేవుని రాజ్యము భోజనము
నమును కాదుగాని, నీతియు
మాధానమును పరిశుద్ధాత్మ యందలి
ందమునై యున్నది" (రోమా
:17). ఆహార విషయమైన సమస్య
్చినప్పుడు దేవుని రాజ్యము ఆధ్యాత్మిక
ంబంధమైనదని వివరిస్తూ పౌలు ఈ
టలు చెప్పాడు.

7) "నిశ్చలమైన రాజ్యము పొంది
కృప కలిగి యుందము; ఆ కృప కలిగి
యు భయభక్తులతో దేవునికి ప్రీతి
మైన సేవ చేయుదము" (హెబ్రీ
:28). ఈ వాక్యాన్ని గమనిస్తే
ందుగా రాజ్యము పొంది, దైవకృప
గి, సేవ చేద్దాం అన్నాడు; రాజ్యములో
డి సేవచేయాలి గాని సేవచేసిన
్వాత రాజ్యం కాదు.

8) "సర్వాధిపతి రాజులకు రాజు
ువులకు ప్రభువునై యున్నాడు" (1
ాతి 6:15). క్రీస్తు రాజుగా రాబోడు;
ారు రెండువేల సంవత్సరాల నుండి
ున రాజై యున్నాడు.

9) "యూదులకు రాజుగా పుట్టిన
వాడెక్కడ నున్నాడు? యని తూర్పు దేశపు
జ్ఞానులు అడిగారు (మత్తయి 2:2).
ఆయన జన్మతోనే రాజని జ్ఞానులకు
అప్పుడే తెలిసింది. గాని నేటి అబద్ధ
బోధకులకు ఇంకా అగమ్యగోచరముగా
ఉంది.

10) "నీ రాజ్యము వచ్చును గాక"
(మత్తయి 6:10) యని రాజ్యము స్థాపింప
బడక ముందు క్రీస్తు నేర్పిన ప్రార్థనను
కొందరు నేటికిని వల్లిస్తుంటారు.
రాజ్యము స్థాపించబడి, రాజైన క్రీస్తుచే
పాలింపబడు చున్నదని ఇన్ని లేఖనాలు
ఎంతో విపులంగా బోధిస్తుండగా - "నీ
రాజ్యం వచ్చుగాక" అని ఇంకను
ప్రార్థించడం లేఖన వ్యతిరేకం
అర్థరహితం.

**రాజ్యములోనికి ప్రవేశం**

నేడు రాజ్యము ఉన్నది; గనుక
రాజ్యములోనికి ఎట్లు ప్రవేశించాలి?
"యేసు ఇట్లనెను - ఒకడు నీటి మూల
ముగాను ఆత్మమూలముగాను జన్మించి
తేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింప
లేడని నీతో నిశ్చయముగా చెప్పు
చున్నాను" (యోహాను 3:5). "ఆయన

తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమ ఫలముగా ఉండునట్లు సత్య వాక్యము వలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను" (యాకోబు 1:18). అంటే దేవుని వాక్యాన్ని బట్టి క్రీస్తులోనికి నిమజ్జనం (బాప్తిస్మం) పొందినవారే, దేవుని రాజ్యములో ప్రవేశిస్తారు.

నీవు దేవుని రాజ్యమైన క్రీస్తు సంఘములో ఉన్నావా? లేక రాజ్యానికి వెలుపట ఉన్నావా? ఒకసారి క్రీస్తుతో సంభాషించిన శాస్త్రితో – "నీవు దేవుని రాజ్యానికి దూరముగ లేవు" అని క్రీస్తు అన్నాడు (మార్కు 12:34). అట్లనే నీ
రాజ్యానికి దగ్గరగా ఉన్నావా? క్రీ
రాజ్యములో పాలివాడవు కాగోరుచున్న
యితే ప్రభువు వాక్యాన్ని విశ్వసించి,
పాపాల విషయమై మారుమనస్సు పొం
క్రీస్తును ప్రభువుగా నోటితో ఒప్పుకొ
పాపక్షమాపణకై నిమజ్జనం (బాప్తిస్మ
పొందు; అప్పుడు మాత్రమే నీ
రాజ్యములో ప్రవేశింపగలవు; రాజ్యము
పాలివాడవు కాగలవు; రాజ్యమందు
దీవెనలు పొందగలవు.

– పి.ఐ. సబ్బి

(మిగతా వచ్చే సంచికలో)

❦ ❦ ❦ ❦

**గమనిక: సత్యవాక్కు కావలసిన వారు సంవత్సరమునకు 50/- రూ॥లు చందా విధిగా పంపించవలయును.**

SATYA VANI, P.O.BOX-80, KAKINADA - 533 001.

# సంక్షిప్త వార్తలు

జూలై 9, 10 తేదీలలో సోదరులు జాషువా గూటం గారు సతీసమేతముగా విశాఖ పట్టణం, సీతమ్మధారలో యున్న సంఘములో వాక్యపరిచర్య చేసిరి. అక్కడ సోదరుల కృషి ఫలితముగా 10వ తేదీ ఆదివారం ఆరాధన యనంతరం 4గురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. సీతమ్మధారలో యున్న సంఘమునకు సోదరులు కె.చార్లెస్‌గారు, పి.జాకబ్‌రాజు గార్లు సువార్తికులుగా పనిచేయు చున్నారు. సీతమ్మధారలో 'ఈనాడు' కు ఎదురుగా యున్న నార్ల వెంకటేశ్వర భవన్ లో స్థానిక సంఘము ఆరాధనకు కూడుకొను చున్నారు. అదే రోజు కాకినాడ రామారావుపేట క్రీస్తు సంఘములో కూడ నలుగురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి.

2005 ఆగష్టు సంచికతో సత్యవాక్కు 26వ యేట ప్రవేశించు చున్నది. జూలై సంచికతో 25 సంవత్సరములు పూర్తి అయినవి. ఆ సందర్భముగా ఆగష్టు 3వ తేదీ బుధవారం సత్యవాణి బిల్డింగ్‌లో సువార్తికుల సదస్సు ఏర్పాటు చేయబడినది. అమెరికాలో సువార్త సేవ చేయుచున్న జాన్ రిక్కీ గూటం గారు ఆ సదస్సులో పాల్గొనుటకు స్వదేశము తిరిగి వచ్చు చున్నారు. ఆయనతో పాటు 7గురు అమెరికా సోదర సోదరీలను కూడ ఆయన తీసికొని వచ్చుచున్నారు.

జూలై మొదటి రెండు వారాల్లోను రిక్కీగారు అమెరికా నుండి ఆఫ్రికాలో ఘనా దేశము వెళ్లి 15 రోజుల పాటు సువార్త చాటగా 50 మంది అక్కడ బాప్తిస్మము పొందిరి. అంతకు ముందు అమెరికాలో జరిగిన యువకుల సదస్సులో ఆయన వాక్యపరిచర్య చేసి 11 మంది అమెరికా వారికి బాప్తిస్మమిచ్చిరి. ఆఫ్రికా నుండి ఆయన జూలై 19న అమెరికా క్షేమముగా చేరుకొనిరి. ఈ పత్రిక ముద్రించు సరికి ఆయన భారతదేశపు తిరుగు ప్రయాణమునకు సిద్ధపడుచున్నారు. ఇక మీదట ఇండియాలోనే ఆయన పని చేయుదురు.

2005 సెప్టెంబరు 15,16,17 తేదీలలో కాకినాడలో అంబేద్కర్ భవన్‌లో గొప్ప బైబిలు లెక్చర్‌షిప్ జరుగును. దూరప్రాంతముల నుండి వచ్చువారికి మూడురోజులకు 10 రూపాయలకే ఉచిత భోజన వసతి సౌకర్యములు కల్పించబడును. ఆ సభలకు హాజరవుటకు నేటి నుండియే సంకల్పించండి. ప్రార్థించండి !!

# వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్

# Vol. 5

ఇప్పుడు లంభించుచున్నది. అది ఉచితం

వలయువారు దిగువ చిరునామాకు వ్రాయండి.

SATYA VANI
P.O.Box. 80
Kakinada - 533 001.

RNI Road No. 69973/98
Postal Regd. No. VM/KD/02

To

From:

**SATYA VAKKU**
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Jashuva Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 53